రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 315 బుధవారం 03-12-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రాన్ని

# నిలబెడుతున్నా

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ఇక్కడే ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. కొత్తగూడెంలో వర్సిటీ శంకుస్థాపన అనంతరం సీఎం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంను నిలబెడుతున్నాం : తెలంగాణ సాకారం చేసిన మన్మోహన్ సింగ్ పేరును దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి పెట్టుకోవడం గర్వకారణమని రేవంత్ రెడ్డి అన్నారు. కీలకమైన మంత్రి పదవులు ఖమ్మం జిల్లా నేతల దగ్గరే ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమానికి పునాది పడింది పాల్వంచలోనేనని తెలిపారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రంను నిలబెడుతున్నాయని వివరించారు.



◆: రేవంత్ రెడ్డి భద్రాద్రి
◆:కొత్తగూడెంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరుతో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి -
◆వర్సిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం

ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రంను నిలబెడుతున్నాం : రేవంత్ రెడ్డి (%జుుం) %పథకాలు అందాలంటే సర్పంచ్‌లు మంచివాళ్లు ఉండాలి : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల కోరారని గుర్తు చేశారు. ఖమ్మం మంత్రుల చేతుల్లోనే పాలనకు ఆయువుపట్టయిన శాఖలు ఉన్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. పథకాలు అందాలంటే సర్పంచ్‌లు మంచివాళ్లు ఉండాలని పేర్కొన్నారు."తెలంగాణ ఉద్యమానికి పునాది పడింది పాల్వంచలోనే. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్‌సింగ్. మన్మోహన్ సింగ్ పేరును వర్సిటీకి పెట్టుకోవడం గర్వకారణం. దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి మన్మోహన్‌సింగ్ పేరు పెట్టాం. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే త్వరగా వర్సిటీ నిర్మాణం పూర్తి చేస్తాం

మిగతా 2లో



## రెండు దశల్లో 'జన గణన'-
## డిజిటల్ విధానంలో నిర్వహిస్తాం

**2026 ఏప్రిల్ నుంచి 2027 ఫిబ్రవరి వరకు జన గణన- కుల గణన కూడా చేస్తాం- కేంద్ర ప్రభుత్వం వెల్లడి**

: దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2026 ఏప్రిల్ - సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జన గణన జరుగుతుందని మంగళవారం లోక్‌సభకు తెలిపింది.
కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇస్తూ, జన గణన గురించి తెలిపారు. జన గణన మొదటి దశలో హౌస్ లిస్టింగ్, సెన్సెన్స్, రెండో దశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. 'మొదటి దశ జన గణన 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు జరుగుతుంది. అయితే ఆయా రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సెస్ నిర్వహణ ఉంటుందని' నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు."జన గణన 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో జరుగుతుంది. అయితే లద్ధాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పపడే నాన్-సింక్రోనస్ ప్రాంతాల్లో జన గణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 మధ్య జరుగుతుంది" అని నిత్యానంద్ రాయ్ లోక్ సభకు తెలిపారు. ఈ ప్రక్రియకు ముందు వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు. మన దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని, ఇంతకు ముందు నిర్వహించిన జనాభా

మిగతా 2లో



## పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పకపోతే సినిమాలు ఆడనివ్వం: కోమటిరెడ్డి

**కోనసీమ దిష్టి వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్‌కు తెలంగాణ మంత్రి వార్నింగ్**
**బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్**

పవన్‌కు రాజకీయ అనుభవం లేదంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన "కోనసీమ దిష్టి" వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... పవన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వబోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. "పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నన్ను తీవ్రంగా బాధించాయి. తెలంగాణ ప్రజల దిష్టి వల్ల కాదు, గత ఆంధ్ర పాలకుల వల్లే ఇక్కడి ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగారు. ఈ విషయం తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే, సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. తెలంగాణలోని ఒక్క థియేటర్‌లో కూడా ఆయన సినిమా విడుదల కాదు" అని స్పష్టం చేశారు.అనంతరం పవన్ సోదరుడు చిరంజీవిని ప్రస్తావిస్తూ.. "చిరంజీవి ఒక సూపర్ స్టార్, ఆయన చాలా మంచి వ్యక్తి. కానీ, పవన్ కల్యాణ్‌కు రాజకీయ అనుభవం లేనట్లుంది. అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు" అని కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు. పవన్ వ్యాఖ్యలపై తెలంగాణలో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

## వన్ కల్యాణ్
## తలతిక్క మాటలు మానుకోవాలి



**కోనసీమ పచ్చదనాన్ని చూసే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వచ్చిందేమోనన్న పవన్**
**పవన్ వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని ఆగ్రహం**
**వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే తెలంగాణలో ఇబ్బందులు తప్పవని హెచ్చరిక**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రంగా స్పందించారు. రెండు రాష్ట్రాల

మిగతా 2లో

## పాపం ఆ కుక్క ఏం చేసింది?.. రేణుకా చౌదరికి అండగా నిలిచిన రాహుల్ గాంధీ



కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి పార్లమెంటు ప్రాంగణానికి ఓ కుక్కను తీసుకురావడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ వ్యవహారంలో ఆమెకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతుగా నిలవడం చర్చనీయాంశమైంది. మంగళవారం పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, ఈ వివాదంపై స్పందించారు. "పాపం ఆ కుక్క ఏం చేసింది? వాటిని ఇక్కడికి రానివ్వరా?" అని ప్రశ్నించారు. "ఈ రోజుల్లో

మిగతా 2లో



## శ్రీలంకకు మానవతా సాయం.. పాకిస్థాన్ ఆరోపణలను ఖండించిన భారత్

-భారత్ ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ నిరాకరించిందని పాకిస్థాన్ ఆరోపణ
-ఖండించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ
-పాక్ విజ్ఞప్తికి గంటల్లోనే అనుమతి ఇచ్చినట్లు వెల్లడి



## పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్

**పవన్ కళ్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం**
**రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలున్నాయని విమర్శ**
**మీ తుపానుకు మేం ఏమీ అనలేదు..**
**మేమెందుకు దిష్టి పెడతామంటూ ఫైర్**
**పవన్ వెంటనే క్షమాపణ చెప్పాలని, చంద్రబాబు స్పందించాలని డిమాండ్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రెండు రాష్ట్రాల మధ్య సౌహార్ద వాతావరణాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఆయన మీడియాతో

మిగతా 2లో

# ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం : రేవంత్ రెడ్డి

: దేశంలోనే అత్యున్నతమైన వర్సిటీ ఇదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎర్త్ సైన్సెస్ వర్సిటీ అనేది దేశంలో ఎక్కడా లేదని అన్నారు. అద్భుతమైన వర్సిటీకి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని, మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీ దేశానికే తలమానికమని కొనియాడారు. వీలైనంత త్వరగా వర్సిటీ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు : మన్మోహన్ సింగ్ పేరుతో ఎర్త్ సైన్సెస్ వర్సిటీ ఇచ్చిన ముఖ్యమంత్రికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని కొనియాడారు. గత ప్రభుత్వం మన్మోహన్ సింగ్ పేరుతో ఒక్క పథకం కూడా పెట్టలేదని విమర్శించారు. మీ దీవెనలు ఇందిరమ్మ ప్రభుత్వంపై ఎప్పుడూ ఉండాలని కోరారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు : కొత్తగూడెంలో ఏర్పాటు చేస్తున్న ఎర్త్ సైన్సెస్ వర్సిటీ భూవిజ్ఞాన శాస్త్రంలో పరిశోధనలు, ఆవిష్కరణలకు ఊతమివ్వనున్న వర్సిటీ స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనుంది. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారు.

# నెహ్రూ ప్రజల సొమ్ముతో బాబ్రీ మసీదును కట్టాలనుకున్నారు : రాజ్‌నాథ్ సింగ్

: భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూపై కీలక వ్యాఖ్యలు చేశారు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ప్రజల నిధులను ఉపయోగించి నెహ్రూ బాబ్రీ మసీద్‌ను నిర్మించాలని అనుకున్నారని ఆరోపించారు. అయితే, దీనిని సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఇది జరగకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఇంకా పటేల్ మరణానంతరం ఆయన స్మారకం కోసం ప్రజలు సేకరించిన నిధులను రోడ్లు, బావుల కోసం వినియోగించాలని నెహ్రూ సూచించినట్లు చెప్పారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ వడోదరలో నిర్వహించిన ఐక్యతా ర్యాలీలో ఆయన ప్రసంగించారు.
"ప్రజల సొమ్ముతో అయోధ్యలో బాబ్రీ మసీద్‌ను నిర్మించాలని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ అనుకున్నారు. ఈ ప్రతిపాదనను అడ్డుకున్న వ్యక్తి గుజరాతీ బిడ్డ సర్దార్ వల్లాభాయ్ పటేల్. ప్రజల నిధులతో మసీద్‌ను కట్టడానికి పటేల్ అసలే అంగీకరించలేదు. దీంతో గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయ పునర్‌నిర్మాణాన్ని నెహ్రూ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన పటేల్, అది పూర్తిగా విభిన్నమైన అంశమని చెప్పారు. ఇందుకోసం ట్రస్టును ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ సొమ్మును తీసుకోకుండా సోమనాథ్ ఆలయాన్ని పునర్‌నిర్మించారు. అచ్చం అలాగే అయోధ్యలోని రామమందిరాన్ని ప్రభుత్వ నిధుల లేకుండానే నిర్మించాం. ఆ ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చు మొత్తం దేశ ప్రజల నుంచే సేకరించారు. ఇదీ అసలైన సెక్యూలరిజం."



వాస్తవానికి సర్దార్ పటేల్ దేశానికి తొలి ప్రధానమంత్రి కావాలని రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. కానీ ఆయన తన రాజకీయ కెరీర్‌లో ఎప్పుడూ హోదాల కోసం పాకులాడలేదని తెలిపారు. ప్రధానమంత్రి అయ్యేందుకు పటేల్‌కు వయసు అడ్డంకిగా మారిందన్న వాదనలను రాజ్‌నాథ్ సింగ్ తోసిపుచ్చారు. 80ఏళ్ల వయసులో మొరార్జీ దేశాయ్ దేశానికి ప్రధాని అయినప్పుడు, అంతకంటే తక్కువ వయసున్న పటేల్‌కు ఎందుకు అర్హత ఉండన్నారు. నెహ్రూతో ఆయనకు అనేక సైద్ధాంతిక విభేదాలు ఉన్నా, మహాత్మా గాంధీకి ఇచ్చిన మాట కోసం కలిసి పని చేశారని గుర్తు చేసుకున్నారు. గాంధీ సూచనల మేరకు పటేల్ విరమించుకుంటేనే 1946లో నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని చెప్పారు. పటేల్ ఖ్యాతిని చెరిపివేసేందుకు కొన్ని రాజకీయ శక్తులు ప్రయత్నించారని ఎవరి పేర్లు ప్రస్తావించకుండానే విమర్శించారు. కానీ, బీజేపీ అధికారంలో ఉన్నంతవరకు వారి ప్రయత్నాలు విజయవంతం కావని తెలిపారు.

"1946లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంది. అందులో మెజారిటీ సభ్యులు వల్లాభాయ్ పటేల్ పేరును ప్రతిపాదించారు. కానీ గాంధీజీ వచ్చి నెహ్రూను అధ్యక్షుడిగా చేయాలని, అందుకోసం పటేల్‌ను తప్పుకోవాలని సూచించారు. దీనికి అంగీకరించిన పటేల్ వెంటనే తన దరఖాస్తును విత్‌డ్రా చేసుకున్నారు. పటేల్ మరణానంతరం ఆయన స్మారకం కోసం పౌరులు నిధులు సేకరించారు. ఈ విషయం నెహ్రూకు తెలియగానే, పటేల్ రైతుల నేతని, అందుకోసం ఈ నిధులను గ్రామాల్లో బావులు, రోడ్లకు ఉపయోగించాలని చెప్పారు. వాస్తవానికి బావులు, రోడ్లను నిర్మించడం ప్రభుత్వ బాధ్యత. ఎలాగైనా పటేల్ ఖ్యాతిని అణగదొక్కాలని అప్పటి ప్రభుత్వం భావించింది. నెహ్రూజీ స్వయంగా ఆయనే భారతరత్న ఇచ్చుకున్నారు. కానీ సర్దార్ వల్లాభాయ్ పటేల్‌కు ఎందుకు భారతరత్న ఇచ్చి గౌరవించలేదు. ప్రధాని మోదీ మాత్రం స్టాట్యూ ఆఫ్ యూనిటీ నిర్మించి వల్లాభాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవాన్ని అందించారు." అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# కొత్త ఆరోపణలు లేవు- పాత కేసులతో వేధించే ప్రయత్నం: మోదీపై ఖర్గే ఫైర్

నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. ఇది రాజకీయ ప్రతీకారం అని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం, ఈడీ కలిసి కొత్త ఆరోపణలు లేక ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని పాత కేసులను తిరిగి తెరపైకి తీసుకువస్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.
"12 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా గాంధీ కుటుంబంపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎందుకంటే మోదీ ప్రభుత్వం, ఈడీ వద్ద కొత్త ఆరోపణలు లేవు. వాస్తవాలు తక్కువగా ఉన్నప్పుడు నాటకీయ అంశాలు రంగంలోకి దిగాయి. రాజకీయ ప్రతీకార చర్య, పాత ఆరోపణలు తీసుకురావడం అన్నీ ప్రత్యర్థులను ప్రత్యర్థులను వేధించే ప్రయత్నం. ఇది రాజకీయ ప్రతీకార చర్య. దీనిని న్యాయవ్యవస్థ కచ్చితంగా గుర్తిస్తుందని మేం విశ్వాసిస్తున్నాం" అని ఖర్గే పేర్కొన్నారు.
అటు నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునే విషయంపై ఢిల్లీ కోర్టు తన నిర్ణయాన్ని డిసెంబర్ 16కు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్(%ాజీూ%)కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని నిందితులు తమ హస్తగతం చేసుకున్నారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా,




ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది.
ఏంటీ కేసు?
1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్. ఈ పత్రికలో అవకతవకలు జరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పటిషన్‌ను దాఖలు చేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ాజీూ%) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్ సంస్థకు చెందిన రూ.2000 విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగాలు మోపింది.

వైఐఎల్‌లో రాహుల్‌కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3 మరియు 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు కూడా నిందితులుగా ఉన్నారు.

# పీఎంవో భవనం పేరు మార్చిన కేంద్రం- కొత్త నేమ్ ఏంటంటే?

: ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంవో) భవనం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. పీఎంవో భవనం పేరును సేవాతీర్థ్‌గా మారుస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో పీఎంవోను ఇక నుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. ప్రధానమంత్రి దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా, ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది.
సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ కాంప్లెక్స్ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. ఇంతకుముందు ఈ భవనాలను ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌గా పిలిచేవారు. అయితే పరిపాలనలో సేవా భావం ప్రాముఖ్యం పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దీనికి సేవా తీర్థ్ అనే పేరు పెట్టాలని నిర్ణయించింది.
కొత్తగా నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో పాటు కేబినెట్ కార్యదర్శిత్వం, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఇండియా హౌస్ ముఖ్యంగా ఉండనున్నాయి. ఇందులోని ఇండియా హౌస్ ప్రత్యేకంగా విదేశీ ప్రతినిధులు, ప్రపంచ నాయకులతో ఉన్నత స్థాయి చర్చలు జరిపే కేంద్రంగా రూపొందుతోంది. దేశ విదేశాంగ వ్యవహారాల్లో ఇది కీలక పాత్ర పోషించనుంది.
సేవా తీర్థ్ వెనక ఉన్న భావం
పరిపాలన అనేది కేవలం అధికారాన్ని ప్రదర్శించే స్థలం కాదు, ప్రజలకు సేవలందించే కేంద్రం కావాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. "సేవా తీర్థ్ అనేది సేవా భావాన్ని ప్రతిబింబించే పని ప్రదేశం. దేశ ప్రాధాన్యాలు, జాతీయ నీతులు ఇక్కడే రూపుదిద్దుకుంటాయి" అని అధికారులు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో ఇప్పుడు ఒక నిశ్శబ్దమైన కానీ లోతైన మార్పు జరుగుతోందని వారు పేర్కొన్నారు. అధికారం నుంచి సేవాభావం వైపు, ఆధిపత్యం నుంచి బాధ్యత వైపు మార్పు జరుగుతోందని వెల్లడించారు.
దేశవ్యాప్తంగా పేర్ల మార్పులు
ఈ కాంప్లెక్స్ మాత్రమే కాదు, గత కొన్నేళ్లుగా భారత పరిపాలనలో పేర్ల మార్పుల ద్వారా విలువల్లో పెద్ద మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర గవర్నర్ల నివాసాలు అయిన రాజ్





భవన్లు, ఇప్పుడు లోక్ భవన్‌లుగా మారుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, పేర్లలో పారదర్శకత, కర్తవ్య భావం ప్రతిబింబించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాల్లో ఇది ఒక భాగం. "ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఒకే సందేశం ఇస్తోంది. ప్రభుత్వం అంటే ప్రజల సేవ కోసం ఉన్న వ్యవస్థ" అని అధికారులు తెలిపారు.
మునుపటి మార్పులు కూడా సేవాభావాన్నే!
భారత రాజధాని ముఖచిత్రాన్ని మార్చే చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గతంలో కూడా పలు ప్రదేశాలకు కొత్త పేర్లు పెట్టింది. రాజ్ పథ్‌ను కర్తవ్య పథ్‌గా పేరు మార్చడం అందరూ గుర్తు చేసుకునే ఉదాహరణ. ప్రధాన మంత్రి అధికార నివాసానికి 2016లో లోక కళ్యాణ్ మార్గ్ అనే పేరు పెట్టారు. ఈ పేరు ప్రజా సంక్షేమం అనే భావాన్ని ప్రతిబింబిస్తుంది. కేంద్ర పరిపాలన భారీ కేంద్రంగా ఉన్న కార్యాలయ సంక్షేపం ఇప్పుడు కర్తవ్య భవన్‌గా పిలుస్తున్నారు. ఇది ప్రజా సేవ ఒక బాధ్యత అని తెలియజేసే రూపకల్పనతో తయారైంది.
వ్యవస్థ మార్పుకు ప్రతీక
"పేర్ల మార్పుకు అర్థం కేవలం పదాల మార్పు మాత్రమే కాదు. ఇది మన మనస్తత్వం మారుతున్న సంకేతం. ప్రజల ముందు బాధ్యతను ఉంచేలా పరిపాలన కొత్త భాష మాట్లాడుతోంది. సేవ, కర్తవ్యం, పౌరుడు అనే భావాలు ఇప్పుడు ప్రధానమైనవి. దేశ ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వానికి ప్రధాన కర్తవ్యం అని ప్రతీ నిర్ణయం చెప్పేలా, కొత్త పేర్లు ఒక విధంగా స్ఫూర్తి కేంద్రాలుగా మారుతున్నాయి" అని అధికారులు చెప్పారు.
తెలంగాణ రాజ్‌భవన్ మార్పు
మరోవైపు, తెలంగాణ రాజ్‌భవన్ పేరు మారుస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం నోటిషికేషన్ జారీ చేసింది. రాజ్‌భవన్‌ను లోక్‌భవన్‌గా మార్చింది. గవర్నర్ల అధికారిక నివాసాలకు పేరు మార్చాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించిన నేపథ్యంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి: తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి

మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్న 'తలతిక్క మాటలు' వెంటనే మానుకోవాలని, లేకపోతే తెలంగాణలో భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత వారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్, సముద్రపు నీటి వల్ల దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా, "ఇక్కడి పచ్చని కొబ్బరి చెట్లను చూసే ప్రత్యేక రాష్ట్ర (తెలంగాణ) డిమాండ్ వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే తాజా వివాదానికి కారణమయ్యాయి.పవన్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీహరి మండిపడ్డారు. "తెలంగాణ వనరులు వాడుకుని ఈ స్థాయికి ఎదిగావు. రాజకీయ మైలేజ్ కోసం రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు. అన్నదమ్ముల్లా విడిపోయిన మనం కలిసుండాలి" అని శ్రీహరి హితవు పలికారు. పనితనంతో ప్రజల మెప్పు పొందాలని, అనవసర వ్యాఖ్యలతో కాదని సూచించారు. తన వ్యాఖ్యలను పవన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు.

## పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్

మాట్లాడారు.
కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ ప్రజల దిష్టి తగలడమే కారణమంటూ పవన్ కల్యాణ్ చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలపై పొన్నం తీవ్రంగా స్పందించారు. "మీ సముద్రం నుంచి వచ్చే తుపాను మా రాష్ట్రాన్ని ముంచేస్తున్నా మేమెవరినీ తప్పుబట్టలేదు. అది ప్రకృతి అని భావించాం. కానీ డిప్యూటీ సీఎం స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడతారా? కోనసీమపై మేమెందుకు దిష్టి పెడతాం?" అని ఆయన నిలదీశారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అన్నదమ్ముల్లాంటివని, ఇలాంటి వ్యాఖ్యలు ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య అగాధాన్ని సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తులో ఉన్న ప్రభుత్వ ప్రతినిధి ఇలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీజేపీ నాయకత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.
దేశంలో ఇలాంటి అంశాలే ప్రధాన చర్చనీయాంశాలుగా మారుతున్నాయి" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పార్లమెంటులోకి పెంపుడు జంతువులకు అనుమతి లేదని అధికారులు చెప్పగా, "వాటికి అనుమతి ఉంది" అని ఆయన బదులిచ్చారు.

## పాపం ఆ కుక్క ఏం చేసింది?.. రేణుకా చౌదరికి అండగా నిలిచిన రాహుల్ గాంధీ

సోమవారం నాడు శీతాకాల సమావేశాల సందర్భంగా రేణుకా చౌదరి తాను కాపాడిన ఓ వీధికుక్కను కారులో పార్లమెంటుకు తీసుకొచ్చారు. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘించారని కొందరు ప్రశ్నించగా, ఆమె ఘాటుగా బదులిచ్చారు. "ఈ ప్రభుత్వానికి జంతువులంటే ఇష్టం లేదు. లోపల కూర్చున్న వాళ్లే కరుస్తారు కానీ, కుక్కలు కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు.

రేణుక చర్యను, ఆమెకు రాహుల్ మద్దతు ఇవ్వడాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్య దేవాలయాన్ని అపహాస్యం చేయడమేనని బీజేపీ నేతలు విమర్శించారు. ఎంపీలను కుక్కలతో పోల్చిన సొంత పార్టీ నేతను ఖండించకుండా, రాహుల్ ఆమెను వెనకేసుకు రావడం విడ్డూరంగా ఉందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా అన్నారు. ఈ ఘటనతో పార్లమెంటు శీతాకాల సమావేశాల వేళ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## శ్రీలంకకు మానవతా సాయం.. పాకిస్థాన్ ఆరోపణలను ఖండించిన భారత్

### భారత్ ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ నిరాకరించిందని పాకిస్థాన్ ఆరోపణ

### ఖండించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ

### పాక్ విజ్ఞప్తికి గంటల్లోనే అనుమతి ఇచ్చినట్లు వెల్లడి

శ్రీలంకకు మానవతా సహాయం అందజేస్తున్న పాకిస్థాన్ విమానాలకు భారత ప్రభుత్వం ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ నిరాకరించిందన్న ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ విదేశాంగ శాఖ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని, భారత్‌పై వ్యతిరేకతను వ్యాప్తి చేయడానికి, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడానికి చేస్తున్న మరో ప్రయత్నమని భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడారు.ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్‌పై పాకిస్థాన్ చేసిన ప్రకటన గురించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు జైశ్వాల్ సమాధానమిస్తూ, పాకిస్థాన్ చేసిన అభ్యర్థనను భారత్ త్వరగా పరిశీలించి, ఓవర్ ఫ్లైట్ అనుమతిని మంజూరు చేసిందని వెల్లడించారు. పాకిస్థాన్ చేసిన ప్రకటనను ఆయన తీవ్రంగా ఖండించారు. పాక్ వాదనను ఆయన పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు.
శ్రీలంకకు మానవతా సహాయం తీసుకువెళుతున్న పాకిస్థానీ విమానాలకు ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ కోసం డిసెంబర్ 01న మధ్యాహ్నం 1.00 గంటలకు ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌కు దరఖాస్తు అందిందని తెలిపారు. మానవతా సహాయం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం అదే రోజున అభ్యర్థనను వేగంగా పరిశీలించి అనుమతిని మంజూరు చేసిందని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు ఓవర్ ఫ్లైట్ అనుమతిని మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. క్లిష్ట సమయంలో శ్రీలంక ప్రజలకు సహాయం చేయడానికి భారతదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

## రెండు దశల్లో 'జన గణన'- డిజిటల్ విధానంలో నిర్వహిస్తాం: కేంద్రం

లెక్కల నుంచి నేర్చుకున్న పాఠాలను తదుపరి జన గణన కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు.
కుల గణన కూడా
మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఈ ఏడాది ఏప్రిల్ 30న రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్ లోక్‌సభకు తెలిపారు.
డిజిటల్ విధానంలో జనగణన
మరో ప్రశ్నకు జవాబిస్తూ, 2027 జనాభా లెక్కింపు డిజిటల్ వేలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొబైల్ యాప్‌ల ద్వారా డేటాను సేకరిస్తామని, స్వీయ గణనకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.
ఈ డిజిటల్ విధానంతో జనాభా లెక్కించేందుకు అధికారులతోపాటు ప్రజలకూ అవకాశం ఇవ్వనున్నారు. ఇంతకు మునుపే రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణన కమిషనర్ కార్యాలయం పౌరులను అడగడానికి దాదాపు 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసింది. ఈ సర్వేలో ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, బైక్, కారు, జీప్, వ్యాన్), గృహోపకరణాలు (రేడియో, టీవీ, ట్రాన్సిస్టర్) వంటి వస్తువుల యాజమాన్యం గురించి ప్రజలను అడుగుతారు. తృణధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, లైటింగ్, మరుగుదొడ్లు వాడకం, స్నానం, వంటగది సౌకర్యాలు, వంట కోసం ఉపయోగించే ఇంధనం, ఎల్పీజీ/పీఎన్జీ కనెక్షన్ గురించి కూడా అడుగుతారు. ఇంటి ఫ్లోరింగ్, గోడలు, పైకప్పు కోసం ఉపయోగించిన మెటీరియల్, నివాసితుల సంఖ్య, ఇంటి గదుల సంఖ్య, ఇంటి యజమాని గురించి ప్రశ్నలు ఉంటాయి.
పదేళ్లకొకసారి జనగణన
మన దేశంలో సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. ఆ తర్వాత కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణన నిలిచిపోయింది. త్వరలో చేపట్టనున్నది 16వ జనాభా గణన. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత లెక్కవేసుకుంటే ఇది 8వది అవుతుంది.

## ఆశలకు యూనిఫాం చీరలు పంపిణీ చేసిన మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక





**తొలి సమయం పెబ్బేరు నవంబర్ డిసెంబర్ 2**పీహెచ్సి ఈరోజు పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశ నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల సమీక్ష సమావేశంలో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి ఆశలకు మరియు ఏఎన్ఎం లకు పూర్తిగా అవగాహన కల్పిస్తూ వాటి వలన కలిగే అనర్థాలను అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం జరిగినది మరియు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో ఆశలకు యూనిఫాం చీరలు పంపిణీ చేయడం జరిగిందిఅలాగే మండలంలోని ప్రతి గర్భిణీ స్త్రీ ని పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న102 వెహికల్ ఉపయోగించుకోవాలని ఆశా కార్యాలకర్తలకు వనపర్తి జిల్లా 102, 108 జిల్లా కోఆర్డినేటర్ శ్రీ మహెబూబ్ సార్ తెలియజేసినారు.ఇట్టి కార్యక్రమంలో %ూనచీ% లీలమ్మ, హెల్త్ సూపర్వైజర్ స్వరూప రాణి, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య ఆశా నోడల్ శివకుమారి, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, ఫార్మసీ ఆఫీసర్ కుమారి, %ూచీవీ% లు, ఆశ కార్యకర్త లు మరియు 108, 102 సిబ్బంది పాల్గొన్నారు

## ఇల్లందు జెకె 5 ఓసి లో కార్మికుడి



**తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 02.**సింగరేణి ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి లో విధులు నిర్వహిస్తుండగానే గుండెపోటుతో సింగరేణి కార్మికుడు మృతి చెందాడు వివరాల్లోకి వెళితే సింగరేణి జెకె 5 కోసి లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న పాల్వాయి శ్రీనివాసులు, (59) ఎప్పటిలాగే మంగళవారం డ్యూటీకి వెళ్ళాడు. మధ్యాహ్నం సమయంలో ఒకసారి గా గుండెపోటు రావడం తో కుప్పకూలిపోయాడు. గమనించిన తోటి కార్మికులు హుటాహుటిన సింగరేణి వైద్యశాలకుతరలించారు.పరిశీలించిన వైద్యులు శ్రీనివాసులు మరణించినట్లుగా ధ్రువీకరించారు అయితే శ్రీనివాసులుకు గుండె నొప్పి రావడం తో 2011లో స్టంట్ వేశారు . మెడికల్ బోర్డు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శ్రీనివాసులు మృతి పట్ల గుర్తింపు సంఘం నాయకులు కే .సారయ్య, ఎండి నజీర్ , అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు, గోచికొండ సత్యనారాయణ, బాబురావు, టీబీజీకేఎస్ నాయకుడు జాఫర్, హుస్సేన్, లు మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కార్మికుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కారులో మాయమై ..,కాంగ్రెస్ చేరుకుంది



తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 02.ఇల్లందు మండలం సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ మిస్సింగ్ కాస్త మిస్ గైడ్ చేస్తూ అందరి ని తప్పుదోవ పట్టించింది.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ మూడు రోజుల క్రితం అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యా దు చేసి విషయం విధితమే..., అందరూ ఊహించినట్లుగానే వల్లాల మంగమ్మ బి ఆర్ ఎస్ పార్టీలు వేడి కాంగ్రెస్ గూటికి చేరుకుంది. మంగళవారం కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గోరం కనకయ్య మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మతో పాటు భర్త నరసయ్య పలువురు మాజీ వార్డు సభ్యులను పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరే వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ పక్కా ఇల్లు, సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని అన్నారు.

ఇది ఇలా ఉంటే...

పార్టీని వీడెందుకు ప్రజలను అధికారులను పక్క ద్రోవ పట్టించే విధంగా మాజీ సర్పంచ్ వల్లాలమంగమ్మ వ్యవహరించిన తీరు సరియైనది కాదని పలువురు టిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు , మాజీ వైస్ ఎంపీ రాము, మండలం ,టౌన్ అధ్యక్షులు పులి సైదులు, చిట్టిబాబు ,నరసింహారావు, ఆళ్ల నాగేశ్వరరావు ,ధనుంజయ్ ,డానియల్ .తదితరులు పాల్గొన్నారు .

# మహిళలు ముందంజలో మౌన విప్లవ కారిణులు

**తొలిసమయం, హైదరాబాద్ డిసెంబర్ 02 :** భారతదేశ ప్రజాస్వామ్యంలో సంప్రదాయం మరియు ఆధునికత ఒకే వేదికపై కలుస్తున్న ఈ కాలంలో, ముస్లిం మహిళలు మౌన విప్లవ కారిణులుగా అవతరిస్తున్నారు. చాలా కాలం వరకు అణచివేత, మూస ధారణలు, మరియు సామాజిక అవరోధాల నీడలలో ఉన్న ఈ మహిళలు, ఇప్పుడు తమ ప్రతిభ, పట్టుదలతో దేశానికి కొత్త దిశ చూపుతున్నారు. వారు తరగతి గదుల నుండి పార్లమెంట్ వరకు, క్రీడా మైదానాల నుండి వ్యాపార రంగాల వరకు తమ సత్తా చాటుతూ, భారతదేశ మహిళా సాధికారత చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాస్తున్నారు.

### విద్య – మార్పుకు మార్గం

విద్య ముస్లిం మహిళల జీవితంలో విప్లవాత్మక మార్పును తెచ్చింది. నజ్మా అఖ్తర్ విద్య మరియు సామాజిక రంగాల్లో చేసిన సేవలకు గాను పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. అలాగే, నైమా అఖ్తర్ అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి వైస్ చాన్స్లర్గా నియమితులై, మహిళా నాయకత్వానికి నూతన చరిత్ర సృష్టించారు. ఏఐఎస్.హెచ్ఈ %ూూఌజు% నివేదిక ప్రకారం, గత కొన్నేళ్లలో ముస్లిం మహిళల ఉన్నత విద్యలో 50 శాతం పెరుగుదల నమోదైంది.

ముంబై ధారావి ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ కుమార్తె అదీబా అనమ్ కథ ఈ మార్పుకు ప్రతీక. కష్టాల మధ్య చదువుకుని, 2024లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణురాలై, మహారాష్ట్ర తొలి ముస్లిం మహిళ ఐఏఎస్ అధికారిణిగా నిలిచింది. ఇప్పుడు ఆమె జిల్లా కలెక్టర్గా పనిచేస్తూ, ఇస్లామిక్ స్టడీస్తో పాటు సైన్స్ మరియు టెక్నాలజీ అంశాలను మద్రసా విద్యలో చేర్చే సంస్కరణలకు ముందుండి నడుస్తోంది.

### క్రీడ – ధైర్యానికి ప్రతీక

ముస్లిం మహిళలు క్రీడా రంగంలోనూ అడ్డంకులను అధిగమిస్తున్నారు. తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్ రెండు సార్లు ప్రపంచ బాక్సింగ్ చాంపియన్గా నిలిచి, దేశ గర్వకారణమైంది.ఆమె విజయం కేవలం బాక్సింగ్ రింగులో కాదు. సామాజిక ధారణలపై కూడా ఒక పంచ్ లాంటిది. ఉపవాసంలో ఉన్నప్పటికీ రింగ్లోకి అడుగుపెట్టిన ఆమె దృఢసంకల్పం విశ్వాసం మరియు క్రీడా స్ఫూర్తి కలయికగా మారింది.కశ్మీర్కు చెందిన అన్సా మరియు అయారా చిష్టీ సోదరీమణులు వూషూ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించి, సంఘర్షణ ప్రాంతాల నుండి వచ్చిన అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచారు. వారి విజయాల తర్వాత కశ్మీర్ ప్రభుత్వం గ్రామీణ బాలికల కోసం ప్రత్యేక వూషూ శిక్షణా శిబిరాలు ప్రారంభించింది.

### వ్యాపారం –ఆర్థిక స్వాతంత్ర్య పథం

విద్య మరియు క్రీడలతో పాటు వ్యాపార రంగంలో కూడా ముస్లిం మహిళలు ముందంజలో ఉన్నారు. రూహా షదాబ్ స్థాపించిన లేడ్ బై ఫౌండేషన్ ద్వారా 500కి పైగా ముస్లిం మహిళలు నాయకత్వ మరియు వ్యాపార నైపుణ్యాలు సాధించారు.ఆమెకు 2024లో స్కోల్ అవార్డు ఫర్ ఇన్నోవేషన్ లభించింది. ఆమె మాటల్లో ు "నమ్మకం అడ్డంకి కాదు, అది నా దిశానిర్దేశం."

అలాగే, ముంబైకి చెందిన ఐషా టాబ్రేజ్ చినోయ్ తన ఎస్ఏ ఫుడ్స్ సంస్థ ద్వారా భారతీయ రుచులను దేశమంతా విస్తరించింది. సాధారణ మత్స్యకార కుటుంబానికి చెందిన ఆమె, స్వంతంగా వ్యాపారం ప్రారంభించి దేశవ్యాప్తంగా మార్కెట్లో గుర్తింపు పొందింది. ముస్లిం మహిళల ఈ విజయాలు వ్యక్తిగత పరిమితులను దాటి, సామాజిక మార్పు వైపు పయనిస్తున్నాయి. మీడియా, విధాన రూపకర్తలు, ప్రభుత్వాలు ఈ కథల ద్వారా ప్రేరణ పొంది, హిజాబ్ ఫ్రెండ్లీ క్రీడా దుస్తులు, మహిళా స్టార్టప్ ప్రోత్సాహ పథకాలు, అల్పసంఖ్యాక విద్యార్థుల నిధులు వంటి కొత్త కార్యక్రమాలను ముందుకు తెస్తున్నాయి. వారి పట్టుదల, ఆత్మవిశ్వాసం భారతదేశానికి ఒక కొత్త అర్థం నేర్పుతోంది. వారు తిరుగుబాటు చేయడం కాదు, వారు నిర్వచనాన్నే మార్చుతున్నారు

# కవులకు కళాకారులకు నిలయం ఓరుగల్లు

**-తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవి,**

**మూడవ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్**

**ఆవిష్కరించిన డిపిఆర్ఓ పసునూరి**

**రాజేంద్రప్రసాద్**



**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 2:** కవులకు,కళాకారులకు ఉమ్మడి వరంగల్ జిల్లా నిలయం అని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,అన్నారు

జిల్లా కేంద్రంలో రచయితల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా పౌరసంబంధాల కార్యాలయంలో ప్రపంచ మూడవ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు.జనవరి 2026, మూడో తేదీ నుండి 5వ తేదీ వరకు గుంటూరు జిల్లా అమరావతి కేంద్రంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నట్లు ఈ సభలకు మహబూబాబాద్ జిల్లా నుండి సుమారు 150 మంది కవులు కళాకారులు వెళ్లడం గొప్ప విషయం అని తెలిపారు.క్షేత్రస్థాయిలో అంతరించిపోతున్న కలలకు జీవం పోయడం కళాకారులను కవులను ఆదరించడం చాలా గొప్ప విషయమని మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ నలుమూలల చాటి చెప్పే ప్రతి ఒక్క కళాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రచయితల సంఘం అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమరావతిలో జరిగే 3,వ ప్రపంచ తెలుగు మహాసభలకు జిల్లాలోని ఆహ్వానం అందిన రచయితలు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రచయితలు, కళాకారులు మహబూబాబాద్ జిల్లా రచయితల వేదిక అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ, బాణాల వీరయ్య, నాల్లం శ్రీనివాస్, దైద ఉషారాణి, ఆరింపుల అనురాధ, మిట్టగడుపుల భరత్ తదితరులు పాల్గొన్నారు

# నూతన విద్యాధికారికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు టీఎన్జీవోస్..



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 2:**మహబూబాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన గౌరవ శ్రీ.వి.రాజేశ్వర్ ను జిల్లా టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు టీఎన్జీవోస్ శ్రీ. ఎం .గణేష్ , సెక్రటరీ శ్రీ. ఎం .డి .ముజాహిద్ అలీ గసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమము లో యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్స్ శ్రీ. సి. హెచ్ .శ్రీనివాస్ , శ్రీ. ఎస్ .బి. శ్రీనివాస్, రమేష్, శ్రీ.ఉమామహేశ్వర్ , సూపర్ఇండెంట్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ (జి హెచ్ ఆర్ టీ) హైదరాబాద్ ఇండియా వారు నిర్వహించిన సమావేశంలో ఉత్తమ్ భారత్ పురస్కార్ 2025 మరియు డాక్టరేట్ ను అందుకున్న జిల్లా యువజన మరియు క్రీడల అధికారిణి ఓలేటి జ్యోతి

**తొలి సమయం మహబూబాబాద్, డిసెంబర్.02**

అంతర్జాతీయ వాణిజ్యం, సామాజిక ప్రభావం మరియు స్థిరమైన అభివృద్ధిలో ఉద్భవిస్తున్న అవకాశాలను చర్చించడానికి భారతదేశం అంతటా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, న్యాయ నిపుణులు, ఆరోగ్య నిపుణులు మరియు సాంస్కృతిక నాయకులను జీహెచ్ ఆర్ టీ ఇండియా సమావేశం ఒకచోట చేర్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఆఫ్ఘనిస్తాన్ యాక్టింగ్ కాన్సుల్ జనరల్ మరియు గౌరవనీయ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు, వారు దేశాల మధ్య కొనసాగుతున్న సహకారం మరియు సద్భావనను హైలైట్ చేశారు మరియు సమ్మిళిత నాయకత్వం మరియు సామాజిక గుర్తింపును ప్రోత్సహించడంలో జి హెచ్ ఆర్ టీ ప్రయత్నాలను ప్రశంసించారు.ప్రతిష్టాత్మక ఉత్తమ్ భారత్



పురస్కార్ 2025ను విభిన్న రంగాలలో వారి ఆదర్శప్రాయమైన కృషికి అత్యుత్తమ వ్యక్తులకు ప్రదానం చేశారు. ఇందులో జిల్లాకు చెందిన క్రీడా విద్యావేత్త మరియు యువ నాయకురాలు ఓలేటి జ్యోతి డాక్టరేట్ మరియు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా అధికారిణిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ డాక్టర్ శభరీష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు

## పెట్రోల్, డీజిల్‌లకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ అమోనియా- భారత్ ఫ్యూచరిస్టిక్ ఎనర్జీ ప్లాన్- ఏమిటిది? మనకు ప్రయోజనాలేంటి?



: ఇప్పుడైతే ఇంధనం అనగానే పెట్రోల్, డీజిల్ మాత్రమే గుర్తుకొస్తున్నాయి. దాదాపు గత వందేళ్లుగా ప్రపంచ ఇంధన రంగాన్ని ఆయిల్ రిచ్ అరబ్ దేశాలు శాసిస్తున్నాయి. అయితే భవిష్యత్తు మరోలా ఉండబోతోంది. రాబోయే వందేళ్ల ఇంధన అవసరాలను తీర్చడంలో ఒక హరిత ఇంధనం కీలక పాత్ర పోషించబోతోంది. అదే గ్రీన్ అమోనియా. దాని ఉత్పత్తికి, ఎగుమతికి ప్రపంచ హబ్‌గా మారే దిశగా భారత్ వడివడిగా అడుగులు వేస్తోంది. చాలా రంగాల్లో డీజిల్, పెట్రోల్‌లకు బదులుగా గ్రీన్ అమోనియాను ఉపయోగించాలని యోచిస్తోంది. తద్వారా వాయు కాలుష్యం, ఇంధన ఖర్చులు తగ్గిపోవడంతో పాటు వాణిజ్య, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశిస్తోంది. ఈసందర్భంగా గ్రీన్ అమోనియా ఫ్యూచర్‌పై అంతర్జాతీయ ప్రజా రవాణా, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల నిపుణుడు డాక్టర్ వలవన్ అముతన్‌తో

గ్రీన్ అమోనియా అంటే ఏమిటి ?

డాక్టర్ వలవన్ అముతన్: గ్రీన్ అమోనియా ఒక రసాయన పదార్థం. నైట్రోజన్, హైడ్రోజన్ అణువుల కలయికతో ఈ రసాయన సమ్మేళనం ఏర్పడుతుంది. 1.7 రెట్లు ఎక్కువ సాంద్రత కలిగిన హైడ్రోజన్ అనేది గ్రీన్ అమోనియాలో ఉంటుంది. హైడ్రోజన్‌ను గాలి లేదా సౌరశక్తి నుంచి సేకరిస్తారు. అందుకే గ్రీన్ అమోనియాను వినియోగిస్తే వాతావరణంలోకి కార్బన్ ఉద్గారాలు ఏమీ రిలీజ్ కావు. స్వచ్ఛమైన పునరుత్పాదక ఇంధన వనరుగా గ్రీన్ అమోనియా పనికొస్తుంది. చాలా ఏళ్లుగా వ్యవసాయ ఎరువులు, క్లీనింగ్ ప్రోడక్ట్స్ తయారీలో దాన్ని వినియోగిస్తున్నారు.

విమానయాన రంగం రూపురేఖలను గ్రీన్ అమోనియా మార్చగలదా ?

డాక్టర్ వలవన్ అముతన్: ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలోకి రిలీజ్ అవుతున్న కార్బన్ ఉద్గారాలలో విమానయాన పరిశ్రమ వాటా 3 శాతం, నౌకాయాన పరిశ్రమ వాటా 3 శాతం దాకా ఉంది. గ్రీన్ అమోనియాలో అధిక సాంద్రత కలిగిన హైడ్రోజన్ కలిసి ఉంటుంది. అందువల్ల సుదూరాలకు రాకపోకలు సాగించే విమానాల్లో దాన్ని ఇంధనంగా వాడొచ్చు. సింగపూర్, దుబాయ్, సిడ్నీలలోని పలు విమానయాన సంస్థలు ఇప్పటికే దీనిపై అధ్యయనం మొదలుపెట్టాయి. గ్రీన్ అమోనియాకు జీవితకాలం ఎక్కువగా ఉండటం, నిల్వ సౌలభ్యం, సైక్లింగ్ ప్రయోజనాలు విమానయాన పరిశ్రమకు కలిసొస్తాయి.

డాక్టర్ వలవన్ అముతన్: సముద్ర మార్గాల మీదుగా సరుకులను రవాణా చేసే చాలా నౌకల్లో ఇప్పటికే గ్రీన్ అమోనియాను ఇంధనంగా వినియోగిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద షిప్పింగ్ కంపెనీలైన మెర్స్క్, ఎన్‌వైకేలు తమ సరుకు రవాణా నౌకల్లో ఈ ఇంధనాన్ని వాడుతున్నాయి. రైల్వే శాఖ, పలు భారీ పరిశ్రమలు సైతం గ్రీన్ అమోనియాను ప్రత్యామ్నాయ ఇంధన వనరుగా వినియోగిస్తున్నాయి. విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు పవర్ బ్యాకప్ కోసం, గ్రిడ్ నిల్వ అవసరాలకు దీన్ని వాడుతున్నాయి. ఒకవేళ సముద్ర రవాణా నౌకలు, విద్యుత్ గ్రిడ్‌లు, భారీ పరిశ్రమలు, రైలు రవాణా వ్యవస్థల్లో గ్రీన్ అమోనియా వినియోగం పెరిగితే, ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే మొత్తం కార్బన్ ఉద్గారాలలో 35 శాతం తగ్గిపోతాయి.రాబోయే 20 ఏళ్లలో గ్రీన్ అమోనియా ఎలాంటి పెనుమార్పును తీసుకొస్తుంది ?

డాక్టర్ వలవన్ అముతన్: ప్రస్తుతం ఇంధన వ్యవస్థ అనగానే బొగ్గు, చమురు, సహజ వాయువు వరుస క్రమంలో ఉంటాయి. కానీ భవిష్యత్తులో పెద్దమొత్తంలో గ్రీన్ అమోనియా అందుబాటులోకి వస్తే, ఇంధన వినియోగం తీరుతెన్నులు మారిపోతాయి. పునరుత్పాదక ఇంధన వనరులు, హైడ్రోజన్, అమోనియాలకు ఫ్యూచర్‌లో టాప్ ప్రయారిటీ లభిస్తుంది. 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా మొత్తం హైడ్రోజన్ డిమాండ్‌లో 45 శాతాన్ని గ్రీన్ అమోనియానే తీరుస్తుంది.

డాక్టర్ వలవన్ అముతన్: ఇంధన భద్రత, వాతావరణ మార్పులు, ఇంధన ధరల పెరుగుదల అనే 3 ప్రధాన సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొంటోంది. ఈ మూడింటికీ ఒకేసారి పరిష్కారాన్ని చూపగల శక్తి గ్రీన్ అమోనియాకు ఉంది. అందుకే చాలా ప్రపంచ దేశాలు పెట్రోల్, డీజిల్ తర్వాత అత్యధికంగా హైడ్రోజన్‌ను వినియోగిస్తున్నాయి. ఆ దేశాలన్నీ గ్రీన్ అమోనియాను భావితరం ఇంధనంగా చూస్తున్నాయి. ఎందుకంటే అందులో హైడ్రోజన్ పుష్కలంగా లభిస్తుంది.

డాక్టర్ వలవన్ అముతన్: గ్రీన్ అమోనియా అనేది ఒక విషపూరిత రసాయన పదార్థం. ఇప్పుడు మనం పెద్దఎత్తున వినియోగిస్తున్న పెట్రోలు, డీజిల్, ఎల్ఎన్‌జీ, క్లోరిన్‌లతోనూ కొన్ని రిస్కులు ఉన్నాయి. దశాబ్దాల తరబడి పరిశోధనలు జరిపి భద్రతా ప్రమాణాలను పెంచుకున్నందు వల్ల నేడు మనం వాటిని నిర్భయంగా వినియోగించే స్థితికి చేరుకున్నాం. గ్రీన్ అమోనియా విషయంలోనూ భవిష్యత్తులో ఈ తరహా భద్రతా ప్రమాణాలు సిద్ధం అవుతాయి. అందుకు అనుగుణంగా ఎక్కడికక్కడ మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయి.

డాక్టర్ వలవన్ అముతన్: అపారమైన సౌరశక్తిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉంది. మన దేశానికి 7,500 కి.మీకుపైగా సముద్ర తీరప్రాంతం ఉంది. అత్యంత నిపుణులైన ఇంజినీర్లు పెద్దసంఖ్యలో అందుబాటులో ఉన్నారు. భారత్‌లో సౌర విద్యుత్‌పై ట్యాక్సులు కూడా తక్కువే. వెరసి, తక్కువ ఖర్చుతోనే అధిక నాణ్యత కలిగిన గ్రీన్ అమోనియాను భారత్‌లో ఉత్పత్తి చేయొచ్చు. ఒకవేళ మనదేశంలో గ్రీన్ అమోనియా ఉత్పత్తి పెద్దఎత్తున ఆరంభమైతే, రాబోయే 10 నుంచి 15 ఏళ్లలోనే అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో సౌదీ అరేబియా రేంజుకు భారత్ ఎదుగుతుంది. గుజరాత్, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో హైడ్రోజన్ ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రాజెక్టులు చేపట్టింది. గ్రీన్ అమోనియా ఉత్పత్తి, ఎగుమతి విప్లవం కోసం అవే భవిష్యత్ పెట్టుబడులు. మొత్తం మీద గ్రీన్ అమోనియా ఎగుమతి టర్మినల్స్ ఏర్పాటుకు భారత్ అనువైన ప్రదేశం.

డాక్టర్ వలవన్ అముతన్: గ్రీన్ అమోనియా వినియోగం పెరిగితే ఇంధన ధరలు తగ్గిపోతాయి. ఇది స్వచ్ఛ ఇంధనం కావడం వల్ల వాయు కాలుష్యం తగ్గుతుంది. గాలి నాణ్యత మెరుగుపడుతుంది. తక్కువ వ్యయంతోనే విద్యుత్ ఉత్పత్తి చేయడం సాధ్యమవుతుంది. దీనివల్ల విద్యుత్ యూనిట్ల ధరలు స్థిరంగా ఉంటాయి. పెట్రోలియం సంపన్న దేశాలు ముడి చమురు ధరలను పెంచినా భారత్‌పై ప్రభావం పడదు. గ్రీన్ అమోనియా ఉత్పత్తి యూనిట్ల వల్ల కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయి. గ్రీన్ అమోనియా ఉత్పత్తికి అత్యంత అవసరమైన సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటవుతాయి. దీనివల్ల అక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయి. ఇంజినీరింగ్, నిర్వహణ, భద్రతా శిక్షణ వంటి రంగాలలో ఉద్యోగాలను భర్తీ చేస్తారు.

డాక్టర్ వలవన్ అముతన్: గ్రీన్ అమోనియా ఇంధన వనరుగా విజయవంతం కావాలంటే, దానికి అంతర్జాతీయ స్థాయిలో నిర్దిష్ట భద్రత, ఇంధన ప్రమాణాలు అవసరం. ఒక దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమోనియాకు మరో దేశంలోకి ఎంట్రీ లభించాలంటే, దాని స్వచ్ఛత, దహన నాణ్యత, నిల్వ ప్రొటోకాల్, లీకేజీ సేఫ్టీ, ఐఎస్ఓ ప్రమాణాలు అన్నీ ఒకేలా ఉండాలి. ఇందుకోసం జపాన్, యూరప్, ఆస్ట్రేలియాలతో భారత్ చేతులు కలిపింది.

# బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు.

**తొలి సమయం, ఇల్లందుడిసెంబర్, 02.**
ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటారనే నెపంతో ఇల్లందు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్ వారు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడంజరిగింది. రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ విధంగా పర్యటిస్తారని ఇది పూర్తిగా ఎన్నికలను నియమావళికి విరుద్ధమని తక్షణమే ఎన్నికల కమిషన్ స్పందించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అరెస్టు చేసి స్టేషన్ కి తరలించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, జిల్లా సీనియర్ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ %�డ% పట్టణ సీనియర్ నాయకులు జెకె శ్రీను, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా%�డ%యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ కాసాని హరిప్రసాద్ యాదవ్, చాంద్ పాష,కొండ్రు రవి కాంత్, వార రమేష్ ఉన్నారు.




# విస్తృత తనిఖీలు నిర్వహించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

**తొలి సమయం, నిజామాబాద్, డిసెంబర్ 02 :**గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీవీ.శ్యాంప్రసాద్ లాల్ మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పని తీరును, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఇందల్వాయి మండలంలో ఎఫ్.ఎస్.టీ బృందాలు చేపడుతున్న తనిఖీలను గమనించి, పలు సూచనలు చేశారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున గట్టి నిఘా కొనసాగిస్తూ, పకడ్బందీగా సోదాలు జరపాలని అన్నారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఇప్పటివరకు సోదాలలో పట్టుబడిన లిక్కర్ నిల్వల గురించి వివరాలను అడిగి తెలుసుకుని, రిజిస్టర్లు పరిశీలించారు. అక్కడి నుండి ఇందల్వాయి ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. సజావుగా పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉందా అని పక్కాగా పరిశీలన చేసుకోవాలని సూచించారు. సిరికొండ మండలం పెద్ద వాల్గోట్, ఇందల్వాయి మండలం తిర్మన్



పల్లి, డిచ్పల్లి మండలం నడిపల్లి, ధర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలను సందర్శించి నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నిర్వహిస్తున్నారా అని పరిశీలన జరిపారు.

# మహా ధర్నా ఎవరికోసం? ఎందుకోసం?

**-మీ వైఫల్యాలను ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారా?**

**-మీ నాటకాలను జర్నలిస్టులు గమనిస్తూనే ఉన్నారు...**

**-డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్**

**తొలి సమయం కరీంనగర్ డిసెంబర్ 2:**తమ అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కొందరు జర్నలిస్టుల సమస్యలపై భారీ ధర్నా పేరుతో కొత్త నాటకాలకు తెరతీసారని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆరోపించారు. వాస్తవానికి ఈ నాయకుల కారణంగానే రాష్ట్రంలోని మెజారిటీ జర్నలిస్టులు ప్రభుత్వానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ప్రభుత్వానికి మధ్య అగాథం పెంచిప్రస్తుతం దానిని తమ ప్రయోజనాలకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం కరీంనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లుగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు రాకపోవడానికి కారణాలు, కారకులు ఎవరని ప్రశ్నించారు. అక్రిడిటేషన్ విధివిధానాలు నిర్ధారించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీ ఇంతకాలం ఏం చేసిందని? ప్రశ్నించారు. అక్రిడిటేషన్ విధివిధానాల రూపకల్పన పూర్తయిందా? సంబంధిత నివేదిక ప్రభుత్వానికి సమర్పించారా? సమర్పిస్తే ప్రభుత్వమే కాలయాపన చేస్తుందా? వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత రూపకల్పన కమిటీకి చైర్మన్గా ఉన్న వ్యక్తిపై ఉందన్నారు.







తమ వైఫల్యాలను ప్రభుత్వంపై రుద్దేందుకు సంఘాల పేరుతో కొందరు ఆడుతున్న కపటనాటకాలను జర్నలిస్టు సమాజం గమనిస్తూనే ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో సమాచార శాఖ వైఫల్యం చెందిందని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు మాట్లాడడం, ప్రభుత్వ చలువతో అధికారంలోకి ఉండి అదే ప్రభుత్వం పై ధర్నాలకు ప్రోత్సహించడం కన్న విడ్డూరం మరొకటి ఉండబోదన్నారు. మీడియా అకాడమీ నిర్దిష్టమైన లక్ష్యాలతో ఏర్పడిందని, దానికి చైర్మన్ గా నియమించే వ్యక్తులకుఆ బాధ్యతలు కాకుండా సమాచార శాఖ నిర్వహించే బాధ్యతలు కూడా అప్పగించడం ప్రస్తుత దుస్థితికి కారణమని ఆయన అన్నారు. ఇకపై మీడియా అకాడమీకి నియమించే వ్యక్తులను కేవలం అకాడమీ పనులకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాహితం కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు తెలంగాణ జర్నలిస్టుల మద్దతు కూడ కట్టడంలో వైఫల్యం చెందిన కొందరు నాయకులు ఒకటి రెండు నెలల్లో ముగియబోతున్న తమ పదవులు కాపాడుకునేందుకు కొత్త వేషాలతో ముందుకు వస్తున్న విషయాన్ని రాష్ట్రంలోని జర్నలిస్టులు గమనించాలన్నారు. అలాంటి వ్యక్తులు జర్నలిస్టు సంఘాల కంటే, డ్రామా కంపెనీలు నడుపుకుంటే బాగుంటుందని సూచించారు. ఈ సమావేశంలో డబ్ల్యూజేఐ జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్ పాల్గొన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్ రాకుండా..



డాక్టర్ గారూ నమస్తే. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఏ వయసులో వేసుకోవాలి. ఇలాంటి క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్లు మార్కెట్‌లో ఇంకేమైనా ఉన్నాయా? ఎంత ఖర్చు అవుతుంది? ఎక్కడ లభిస్తాయి?

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్లను తొమ్మిదేళ్ల నుంచి పదిహేనేళ్లలోపు ఆడపిల్లలైతే.. రెండు డోసులు వేయించాలి. తొలిడోసు తర్వాత ఆరునెలలకు మరో డోసు వేస్తారు. ఒక్కో డోస్ రెండు వేల దాకా అవుతుంది. పెద్దవాళ్లు కూడా వేయించుకునే వీలుంది. నిజానికి, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను 45 ఏళ్ల వయసులోనూ తీసుకోవచ్చు. కాకపోతే, పెళ్లికి ముందు అయితే మంచిది. ఎందుకంటే, ఈ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. ఇది సంభోగం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. హెచ్‌పీవీలో చాలా రకాలు ఉంటాయి. అలా అని, అన్నిటి వల్లా క్యాన్సర్ రాదు. హైరిస్క్ హెచ్‌పీవీ వల్ల మాత్రమే క్యాన్సర్ వస్తుంది. శరీరంలో ఉండేది మామూలు వైరసా, హైరిస్క్ వైరసా అనేది బయటికి తెలియదు కాబట్టి, లైంగిక జీవితం ప్రారంభించకముందే ఈ వ్యాక్సిన్లు తీసుకుంటే మంచిది. ఇవి వేయించుకున్నా సరే.. పెళ్లయ్యాక లేదా సెక్స్ జీవితం ప్రారంభించిన మూడేళ్ల తర్వాత పాప్‌స్మియర్ తప్పకుండా చేయించుకోవాలి. పదిహేను దాటాక అయితే, మొదటి డోసు తర్వాత రెండు నెలలకు ఒకటి, ఆరునెలలకు మరొకటి చొప్పున మూడు డోసులు తీసుకోవాలి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా దాదాపు 80 శాతం వరకూ ఇవి నియంత్రించగలవు. మిగతా క్యాన్సర్లకు ఎలాంటి వ్యాక్సిన్లూ అందుబాటులో లేవు. ఏ వయసు వాళ్లయినా వేసుకోగలిగే మరో వ్యాక్సిన్ హెపటైటిస్-బి. ఇది లివర్ క్యాన్సర్ రాకుండా అరికడుతుంది. కామెర్లతో వచ్చే ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. హెపటైటిస్-బి పరీక్ష నెగెటివ్ వస్తే ఈ డోస్ వేయించుకోవచ్చు.

# రైతుకు రొక్కం.. చేనుకు శోభ!



మా నాన్న భద్రయ్య హెడ్ మాస్టర్. సొంతూరు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మాకు యాభై ఎకరాల సేద్యం ఉంది. కూలీలు ఉన్నా కుటుంబ సభ్యులు కూడా కష్టపడక తప్పదు. చదువుకునే రోజుల్లో నేనూ పొలానికి వెళ్లేదాన్ని. అప్పట్లో ఇన్ని పనిముట్లు లేవు. ఇన్నిన్ని వంగడాలు లేవు. నేను హైదరాబాద్‌లోని రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఇంటర్ చదివాను. అప్పట్లో హైదరాబాద్‌లో మత ఘర్షణల వల్ల చాలా రోజులు కాలేజ్ మూసేశారు. క్లాసులు సక్రమంగా జరిగేవి కాదు. దీంతో ఎంసెట్ సరిగా రాయలేకపోయాను. చదివితే వ్యవసాయ శాస్త్రమే చదవాలనే పట్టు దలతో డిగ్రీలో చేరలేదు. ఎంసెట్ రెండో ప్రయత్నంలో మంచి ర్యాంక్ వచ్చింది. బీఎస్సీ (అగ్రికల్చర్)లో చేరాను. రెండో సంవత్సరంలో ప్లాంట్ బ్రీడింగ్ పరిచయమైంది. కొత్త వంగడాల గురించి ఇందులో ఉంటుంది. పీజీలో ప్లాంట్ బ్రీడింగ్ చదవాలంటే ఎంట్రన్స్‌లో మంచి ర్యాంక్ రావాలి. అందుకే పట్టుదలగా చదివాను. ఫస్ట్ ర్యాంక్ సాధించాను. ఎమ్మెస్సీలో ప్లాంట్ బ్రీడింగ్ స్పెషలైజేషన్ చేశాను. సీఎస్ఐఆర్ జేఆర్ఎఫ్ రీసెర్చ్ ఫెలోషిప్ వచ్చింది. ధార్వాడ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్‌లో చేరాను. పొద్దుతిరుగుడు పంటలో పేరెంటల్ లైన్స్ (ఆడ, మగ) సాగు మీద పరిశోధన చేశాను. మూడేళ్లలోనే పీహెచ్‌డీ పట్టా సాధించాను.

### వరంగల్ కంది

పీహెచ్‌డీ పూర్తికాగానే మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం వచ్చింది. మూడేళ్ల తర్వాత ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిస్ట్ కొలువు వరించింది. నన్ను ప్రత్యేక బాధ్యతలతో వరంగల్‌లోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు పంపారు. అప్పట్లో ఇంత నీటి లభ్యత లేదు. ఆరుతడి పంటలే ఎక్కువ. కంది చేలు వైరస్‌ను తట్టుకోలేకపోయేవి. తక్కువ దిగుబడి పంటలనే రైతులు సాగు చేసేవారు. అధిక రాబడినిచ్చే, వైరస్ తెగుళ్లను తట్టుకునే కొత్తరకం వంగడాలపై అక్కడ పరిశోధన జరిగేది. నేనూ భాగస్వామిని అయ్యాను. డబ్ల్యూఆర్‌జీఈ93, డబ్ల్యూఆర్‌జీఈ97, డబ్ల్యూఆర్‌జీ255 వంగడాలను అభివృద్ధి చేశాం. తెలంగాణ రైతులు అత్యధికంగా సాగు చేస్తున్నది ఈ కంది వంగడాలనే. ఆపైన కరీంనగర్‌లోని మొక్కజొన్న పరిశోధనా స్థానానికి బదిలీ అయ్యాను. ఇక్కడ ఎండు తెగులును తట్టుకునే హైబ్రిడ్ మొక్కజొన్న కేఎన్ఎంహెచ్4010131, యాసంగిలో తక్కువ కాలంలో దిగుబడి నిచ్చే కేఎన్ఎంహెచ్ 4010141 పేరెంటల్ లైన్స్‌ని అభివృద్ధి చేశాం.

### నెంబర్ వన్ సీడ్

పొలాసలోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో అసోసియేట్ బ్రీడర్‌గా వరి వంగడాలపై పరిశోధన చేశాను. ఉల్లికోడు పురుగు వల్ల ఎక్కువగా నష్టపోతున్నామని రైతులు చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారంగా తక్కువ వ్యయంతో, అధిక లాభాలిచ్చేలా కొత్త వంగడాల రూపకల్పనకు పూనుకున్నది మా బృందం. రెండేళ్లు కష్టపడి 'ప్రద్యుమ్న' రకం తయారు చేశాం. ఇది తక్కువ కాల పరిమితిలో మంచి దిగుబడిని ఇస్తుంది. వానకాలం, యాసంగి పంటగా వేసుకోవచ్చు. ఉల్లికోడును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 'బతుకమ్మ' రకం వరి వంగడాన్నీ మేమే అభివృద్ధి చేశాం. సన్న వడ్లలో 'జేజీఎల్ 24423' రకం వంగడాన్ని అభివృద్ధి చేశాం. ఈ రకం వరిని సాగుచేస్తే మొక్క పడిపోదు. గింజ రాలిపోదు. సన్న వడ్లలో అధిక దిగుబడినిచ్చే 'కేఎన్ఎం1638' వంగడాన్నీ అభివృద్ధి చేశాం. మన రైతుల ప్రాధాన్యం ఈ వరి వంగడాలే. తెలంగాణలో సాగు అవుతున్న వరిలో కేఎన్ఎం1638, జేజీఎల్24423లే ఎక్కువ.

### బ్రీడ్ లీడర్

అయిదేళ్ల క్రితం.. నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు సీనియర్ సైంటిస్ట్‌గా బదిలీ అయ్యాను. ఇక్కడ ఆగ్రో ఫారెస్ట్రీలో రీసెర్చ్ చేస్తున్నాను. ట్కట్కప్లె ఉడ్ పరిశ్రమ దేశంలో శరవేగంగా ఎదుగుతున్నది. ఆ కంపెనీలకు కావాల్సిన చెక్క మన దగ్గర అందుబాటులో లేదు. మన వేప ఉద్యాన సాగుకు అనువైంది కాదు. కొమ్మలు ఎక్కువగా ఉండటం వల్ల దిగుబడి తగ్గుతుంది. కొమ్మలు కత్తిరించడం రైతుకు సమస్యే. వీటిని అధిగమించేందుకు మలబార్ వేపతో ఎన్‌టీపీఎంబీ01 అనే మ్యూటెంట్ (ఉత్పరివర్తనం చెందించిన) వేపను అభివృద్ధి చేశాను. ఈ వేపచెట్టు నిలువుగా పెరుగుతుంది.

కొమ్మలు వాటంతట అవే రాలిపోతాయి. తెలంగాణలో ఉద్యాన పంటలు పెరుగుతున్నాయి. టమాట, వంగ లాంటి మొక్కల పెంపకానికి ఊతంగా నిలువు కర్రల సాయం అవసరం అవుతుంది. ఇప్పటి వరకు మన రైతులకు ఈ సమస్యపై అవగాహన లేదు. భవిష్యత్ అవసరాల కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన పద్దెనిమిది వెదురు జాతులను నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో పెంచుతున్నాం. ఉద్యాన పంటల సాగులో వీటి ఉపయోగాన్ని అధ్యయనం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాల కోసం టిష్యూ కల్చర్ ద్వారా కొత్తరకం వెదురు మొక్కను అభివృద్ధి చేసే పనిలో ఉన్నాను. తెలంగాణ రైతులకు ఇది మా కానుక.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట



పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా%%


తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

### మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథాశ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చు తున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జి, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.




# గోరింటాకు చేతులు కాళ్లకే కాదు.. ఇప్పుడు వీపు దాకా పాకేసింది!



గోరింటాకు అరచేతిలో పండితే అందం. కాళ్లను చుడితే ముస్తాబు. అదే రవికగా మారిపోతే.. వీపునూ చేతులనూ అలంకరిస్తే.. కొత్త ట్రెండ్! అవును.. ఇప్పుడు బ్లౌజ్ మెహందీ సరికొత్త ట్రెండ్. అతిసాదా అలంకరణ నుంచి నిండైన నగల డిజైన్ల దాకా ఎన్నో రకాలు.. మెహందీ రవికల్లో కనువిందు చేస్తున్నాయి. మెహందీ ఫంక్షన్ ఎంత ఘనంగా చేసుకున్నా, గోరింటాకులో ఎన్ని కొత్త డిజైన్లు ప్రయత్నించినా.. అలంకరించేది కాళ్లకూ, చేతులకేగా! ఎక్కడ చూసినా, ఎన్నేళ్లు గడిచినా ఇంతేనా.. అనుకునే ఆధునిక పెళ్లి కూతుళ్ల కోసం మెహందీ డిజైనర్లు సరికొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చారు. చూడగానే వావ్ అనిపించేలా, కళ్లతో చూస్తే కాదనలేని విధంగా కొంగొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. బ్లౌజ్ మెహందీ డిజైన్లు నేటి తరం పెళ్లి కూతుళ్ల బ్యాక్‌లెస్ జాకెట్లకు కొత్త అలంకారం.

**ఎన్నో ఎన్నెన్నో..** మెహందీలో ఉన్నట్టుగానే ఇందులోనూ ఎన్నో రకాల డిజైన్లు అందాలొలికిస్తున్నాయి. విభిన్న మోటిఫ్ ప్రింట్లతో అచ్చం నిజం బ్లౌజ్‌లా కనిపించేలా, వెనక బటన్లు, అంచువెంట వేసే పూసలు, లేసులను కూడా అచ్చు గుద్దినట్టు ఇందులో చూపిస్తున్నారు కళాకారులు. వీపు మీద టాజిల్స్ వేలాడినట్టు, చిన్ని గంటలు వరుస కట్టినట్టూ కనికట్టు చేస్తున్నారు. ఆడపిల్లలకు వర్క్ బ్లౌజుల మీద ఉండే ఇష్టాన్ని గమనించి గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ వర్క్ చేసినట్టు అనిపించే డిజైన్లనూ ఆవిష్కరిస్తున్నారు. పూలు, లతలు, మామిడి పిందెలు, ఏనుగులలాంటి మోటిఫ్‌లను ఇందుకోసం వాడుతున్నారు. వీపు మీద, చేతుల మీద నాజూగ్గా వచ్చే జాలీ వర్క్ ముద్దు గుమ్మలను మరింత ముగ్ధ మనోహరంగా చూపిస్తుంది.

మరింత సునిశితంగా ఉండే నగల డిజైన్లను చేయి తిరిగిన కళాకారులు ఈ బ్లౌజ్ మెహందీలో మెరిపిస్తున్నారు. చీరతో పాటు ఫ్యాషనబుల్ డ్రెస్సుల మీదకీ నప్పేలా మాడ్రన్ జువెలరీ డిజైన్లతోనూ మెహందీని పెడుతున్నారు. బ్యాక్ ఓపెన్ బ్లౌజ్‌ల కోసం పల్లకీ తరహా డిజైన్లు అదుర్స్ అనిపిస్తున్నాయి. చేతులకు ఒకరకంగా, బాడీకి మరోరకంగా వచ్చే డిజైన్లు ఎక్కువ మందికి ఫేవరెట్‌గా ఉంటున్నాయి. బ్యాక్‌లెస్ కాకుండా స్లీవ్‌లెస్ మాత్రమే వేసుకునే వాళ్లకోసం అరచేతిలో మొగ్గ తొడిగిన గోరింటకు మ్యాచింగ్‌గా చేతులకూ డిజైన్‌ను వేస్తున్నారు. ఇవైతే పెళ్లికూతుళ్లకే కాదు, విడిగా ఈవెంట్లకు వేసుకునేందుకూ నప్పుతాయి. ఇక నుంచీ అరచేత మాత్రమే కాదు అందాల వీపుమీదా గోరింట మొగ్గ తొడుగుతుందన్న మాట!

దిన పత్రిక తొలి సమయం
బుధవారం 03 డిసెంబర్ 2025

# అలాంటి పాత్ర కోసం బేబమ్మ ఆరాటం..!



ఉప్పెన సినిమాతో సూపర్ పాపులర్ అయిన బేబమ్మ అదేనండి కృతి శెట్టి వరుస ఫ్లాపులు షాక్ ఇవ్వడంతో అమ్మడి తన ప్లాన్ మొత్తం మార్చేయాలని అనుకుంటుందట. ఉప్పెన నుంచి రీసెంట్ గా వచ్చిన కస్టడీ వరకు చేసిన అరడజను సినిమాల విషయంలో అమ్మడు చాలా పొరపాట్లు చేసింది. మొదటి 3 సినిమాలు హిట్టైనా ఆ తర్వాత సినిమాలన్నీ ఫలితాల విషయంలో షాక్ ఇచ్చాయి. మళ్లీ ఉప్పెన లాంటి హిట్ పడితే కానీ కృతి కెరీర్ జోష్ అందుకోదు. అయితే ఇన్నాళ్లు గ్లామర్ విషయంలో కాస్త ఆలోచించిన బేబమ్మ ఇప్పుడు అందుకు కూడా రెడీ అంటుంది. కృతిలో ఈ మార్పు ఎలా వచ్చింది ఎందుకు వచ్చింది అన్నది పక్కన పెడితే బేబమ్మ మారిపోయింది అన్నది తెలియాలంటే అమ్మడి ఫోటో షూట్స్ చూస్తే అర్ధమవుతుంది. ఇన్నాళ్లు స్కిన్ షో కి నో చెప్పిన అమ్మడు కాస్త ఇప్పుడు స్లీవ్ లెస్ జాకెట్ తో గ్లామర్ ట్రీట్ అందిస్తుంది. అంతేకాదు అవకాశాలు కాస్త టఫ్ అవుతున్న ఈ టైం లో ఫోటో షూట్స్ తోనే కాదు గ్లామర్ రోల్స్ కూడా చేసేందుకు రెడీ అంటుందట కృతి శెట్టి. బేబమ్మ కూడా స్కిన్ షో చేసి లిప్ లాక్ సీన్స్ చేయడం మొదలు పెడితే తప్పకుండా ఆమె మళ్లీ ఫామ్ లోకి వచ్చే అవకాశం ఉంటుంది. కమర్షియల్ సినిమాల్లో హీరో పాత్రలకు ఉన్న వెయిట్ హీరోయిన్ పాత్రలకు ఉండదు. కొంతమంది హీరోయిన్స్ అయితే కేవలం పాటలకే పరిమితం అవుతుంటారు. అయితే అలాంటి ఆఫర్లు ఇక చేయకూడదని ఫిక్స్ అయ్యిందట కృతి శెట్టి. అంతేకాదు సరైన పాత్ర దొరికితే గ్లామర్ ట్రీట్ కూడా ఇచ్చేందుకు రెడీ అంటూ దర్శక నిర్మాతలకు హింట్ ఇస్తుంది. ఫోటో షూట్స్ తోనే సూపర్ అనిపించుకుంటున్న కృతి శెట్టి సినిమాల్లో గ్లామర్ రోల్స్ చేస్తే మాత్రం నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పొచ్చు. నాగ చైతన్య కస్టడీతో తమిళ ప్రేక్షకులకు పరిచయమైన కృతి శెట్టి అక్కడ అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం టోవినో థామస్ తో మలయాళంలో ఒక భారీ పీరియాడికల్ సినిమా చేస్తున్న కృతి శెట్టి తెలుగులో శర్వానంద్ హీరోగా చేస్తున్న సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాల రిలీజ్ తర్వాత కృతి రేంజ్ మారుతుందేమో చూడాలి. చేస్తున్న సినిమాలతో పాటుగా ఫోటో షూట్స్ విషయంలో కూడా కృతి శెట్టి తన మార్క్ చూపించాలని చూస్తుంది.

## సూపర్ స్టార్ల కొడుకుల ప్రవర్తనపై

# తమన్నా ఘాటైన వ్యాఖ్యలు

తమన్నా భాటియా 'లస్ట్ స్టోరీస్ 2' సందడి ముగిసింది. ఈ వెబ్ సిరీస్ వైఫల్యంపై సోషల్ మీడియాల్లో రకరకాల విమర్శలొచ్చాయి. ఆ సంగతి అటుంచితే.. ఇటీవలి ఓ ఇంటర్వ్యూలో తమన్నా తెలుగు స్టార్లపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సౌత్ లో హాట్ టాపిక్ గా మారాయి. తెలుగు- తమిళం- హిందీ భాషల్లో నటిస్తున్న మేటి కథానాయికగా తమన్నాకు కెరీర్ పరమైన ఇబ్బందులేవీ లేవు. అయితే సౌత్ స్టార్లతో పని చేసినప్పుడు తన కంఫర్ట్ లెవల్ ఎలా ఉంది? అనే ప్రశ్నకు తమన్నా సమాధానమిచ్చింది. సౌత్ ఇండియన్ సూపర్ స్టార్స్ తో వారి వారసులతో పనిచేసినప్పటి అనుభవాలను తమన్నా తాజా ఇంటర్వ్యూలో షేర్ చేసింది. సౌత్ స్టార్లు తనతో ఎంతో గౌరవంగా ప్రవర్తించారని మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా వ్యాఖ్యానించారు. రామ్ చరణ్ - నాగ చైతన్య తదితర స్టార్లు సూపర్ స్టార్ల ఆలనాపాలనలో చాలా చక్కగా పెరిగారని తమన్నా అభివర్ణించారు. సెట్స్ లో సౌత్ నటీనటులు ఎలా శ్రద్ధగా గౌరవంగా ఉంటారో తెలియజేస్తూ తమన్నా కాంప్లిమెంట్లు ఇచ్చింది. నేను మెగాస్టార్ చిరంజీవి వారసుడు రామ్ చరణ్ .. నాగార్జున సర్ కొడుకు చైతన్యతోను పని చేసాను. వారంతా చాలా అందంగా పెరిగారనిపిస్తుంది. వారు చాలా మంచి ప్రవర్తన కలిగిన హీరోలు.. చాలా సంస్కారవంతులు.. చాలా గౌరవప్రదంగా ఉంటారు.. అని తమన్నా కాంప్లిమెంట్లు ఇచ్చారు. నా ఉద్దేశ్యంలో శౌర్యం ఈ దేశంలో చాలా అరుదు. కానీ నేను టాలీవుడ్ లో పనిచేసిన సమయంలో కొందరు పురుషుల్లో శౌర్యాన్ని గమనించాను. వారు చాలా ధైర్యవంతులు.. సెట్ లో ఉన్న మహిళ సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవడంలో వారంతా మేటి. చిరంజీవి సర్ కూడా వారిలో ఒకరు.. అని తమన్నా ప్రశంసించారు. ఇతర అంశాలపైనా తమన్నా తన మనసులో మాటను వివరించారు. నేను పెద్ద స్టార్ ని అవుతానని మొదట నమ్మింది చిరంజీవి గారు అని తమన్నా వెల్లడించింది. మోజో స్టోరీపై బరా దత్ తో జరిగిన సంభాషణలో తమన్నా భాటియా ఈ వ్యాఖ్యలు చేసారు. "నువ్వు స్టార్ అవుతావు" అని నాతో చెప్పిన మొదటి వ్యక్తులలో చిరంజీవి గారు ఒకరు. ఇది నేను రామ్ చరణ్ తో పని చేస్తున్నప్పుడు కాదు.. అంతకుముందే ఆయన ఈ మాట అన్నారని తమన్నా తెలిపారు. తదుపరి సూపర్ స్టార్ రజనీకాంత్ తో కలిసి జైలర్ చిత్రంలో తమన్నా నటించారు. కేవలం ఒకరోజు పనిచేసినప్పటికీ రజనీ సర్ నా గురించి ఆలోచించి ఒక పుస్తకం కొనిచ్చారని తమన్నా గుర్తు చేసుకున్నారు. సూపర్ స్టార్లు కేవలం సూపర్ స్టార్లు మాత్రమే కాదని నేను గ్రహించాను. ఎందుకంటే వారు నిజంగా మనుషులను మనుషుల్లానే చూస్తున్నారు. లింగవివక్షకు తావే లేదని నేను భావిస్తున్నాను.. అన్నారు. తమన్నా కెరీర్ మ్యాటర్ కి వస్తే.. జైలర్ ఆగస్ట్ 10న విడుదల కానుంది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రజనీకాంత్- మోహన్ లాల్- శివ రాజ్కుమార్- జాకీ ష్రాఫ్ తదితరులు నటించారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి 'భోలా శంకర్'లోను తమన్నా నటిస్తోంది. జైలర్ తో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఢీకొంటుంది. కీర్తి సురేష్- సుశాంత్ కూడా భోలాశంకర్ లో నటిస్తున్నారు. అరుణ్ గోపీ దర్శకత్వంలో నటుడు దిలీప్ తో మలయాళ చిత్రం 'బాంద్రా'లోను నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ కొనసాగుతోంది.



## షూటింగ్‌లో

# సూపర్ స్టార్‌కి గాయాలు



బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ షూటింగ్ లో ప్రమాదానికి గురి అయి గాయాల పాలు అయినట్లుగా తెలుస్తోంది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో ఓ సినిమా చిత్రీకరణ చేస్తున్న సమయంలో షారుఖ్ కు ప్రమాదం అయ్యిందట. ఈ ప్రమాదంలో షారుఖ్ ఖాన్ కి గాయం అయినట్లుగా సమాచారం అందుతోంది. ముక్కుకు అయిన గాయానికి వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారట. ప్రమాదం జరగడంతో హుటాహుటిన షారుఖ్ ఖాన్ ఇండియాకు తిరిగి వచ్చారు. ప్రస్తుతం షారుఖ్ ఖాన్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఎలాంటి ఆందోళన అక్కర్లేదు అంటూ ఆయన సన్నిహితులు మరియు బాలీవుడ్ వర్గాల వారు చెబుతున్నారు. ఏ సినిమా షూటింగ్ సందర్భంగా షారుఖ్ ఖాన్ ముక్కుకు గాయం అయ్యింది అనేది మాత్రం క్లారిటీ లేదు. షారుఖ్ అధికారికంగా ఈ విషయమై ఒక క్లారిటీ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. అమెరికా లో షూటింగ్ చేస్తుండగా ప్రమాదం జరగడంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. షారుఖ్ దాదాపు దశాబ్ద కాలం తర్వాత సూపర్ హిట్ ను అందుకున్నాడు. పఠాన్ సినిమా తో ఏకంగా వెయ్యి కోట్ల వసూళ్లు దక్కించుకున్నాడు. త్వరలో జవాన్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అట్లీ దర్శకత్వంలో రూపొందిన జవాన్ సినిమా లో నయనతార.. విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. సౌత్ లో జవాన్ సినిమా భారీ వసూళ్లు సాధించడం ఖాయం అనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నారు.

# మత్స్యకన్యను మరపిస్తున్న మౌని



మౌనిరాయ్ పరిచయం అవసరం లేదు. కేజీఎఫ్ చిత్రంలో ఐటమ్ నంబర్ తో అదరగొట్టిన ఈ బ్యూటీని సౌత్ అభిమానులు సులువుగా గుర్తుపట్టగలరు. ముఖ్యంగా ఇన్ స్టా ఫాలోవర్స్ ఈ ట్యాలెంటెడ్ బ్యూటీ ఇచ్చే ట్రీట్ కి మైండ్ బ్లాంక్ అంటూ కామెంట్లతో విరుచుకుపడడం చాలా రొటీన్. తన తాజా ఫోటోలతో మౌని మరోసారి అభిమానులను ఉర్రూతలూగించింది. మౌని రాయ్ అందాల ప్రదర్శనకు సోషల్ మీడియాల్లో ప్రశంసలు కురుస్తున్నాయి. చీరందంలో మజా ఎలా ఉంటుందో మౌని మరోసారి తాజా ఫోటోషూట్ తో రివీల్ చేసింది. ఈ ఫోటోషూట్ వీక్షించాక.. దారి తప్పి నేలపైకి వచ్చిన మత్స్యకన్యవా? అంటూ అభిమానులు లవ్ ఈమోజీలతో విరుచుకుపడుతున్నారు. మౌని చిలుకాకుపచ్చ మిరుమిట్ల చీరలో పాక్షికంగా అందాలను ఆరబోస్తున్న తీరు హృదయాలను గెలుచుకుంది. శిల్పి ఉలి వేసి చెక్కిన అందమైన విగ్రహకన్యలా కనిపస్తున్నావంటూ కొందరు అభిమానులు ప్రశంసిస్తున్నారు. మౌని రాయ్ అన్ లిమిటెడ్ ట్రీట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇటీవల దిశా పటానీతో కలిసి పింక్ లుక్ లో ఈ బ్యూటీ విస్మయపరిచింది. అభిమానుల్లోకి ఈ ఫోటోలు వేగంగా దూసుకెళ్లాయి. ఇప్పుడు అంతకుమించి తాజా ఫోటోషూట్ వైరల్ అవుతోంది. చిలుకాకు పచ్చ చీరలో మౌని అందాలు చూసేందుకు రెండు కళ్లు చాలవు! అంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఫోటోలు సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ లలో చర్చనీయాంశంగా మారాయి. ఏక్తా కపూర్ క్యుంకీ సాస్ భీ కభీ బహు థీతో టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టింది మౌని. నాగిన్ లో నటించిన తర్వాత ఎంతో పాపులరైంది. మౌని 2018లో అక్షయ్ కుమార్ గోల్డ్ చిత్రంతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. గత సంవత్సరం అయాన్ ముఖర్జీ బ్రహ్మాస్త్రలో కనిపించింది. ఇటీవల జుబిన్ నౌటియాల్ తో కలిసి 'దోటరా' అనే మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది. ప్రస్తుత కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తదుపరి సైన్స్ ఫిక్షన్ హార్రర్ కామెడీ చిత్రం 'ది వర్జిన్ ట్రీ'లో సంజయ్ దత్- పాలక్ తివారీ- సన్నీ సింగ్ లతో కలిసి స్క్రీన్ స్పేస్ ను షేర్ చేసుకుంటోంది. సౌత్ లోను మౌని అవకాశాల కోసం ప్రయత్నిస్తోందని సమాచారం.

# క్యూట్ బ్యూటీ క్లీ వేజ్ షో



తెలుగు అమ్మాయి అయినా కూడా ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసిపోకుండా అందాల ఆరబోత చేస్తూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్న ముద్దుగుమ్మ ప్రియాంక జవాల్కర్. ఈ అమ్మడు విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీవాలా సినిమా తో హీరోయిన్ గా మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత ప్రియాంక జవాల్కర్ కి వరుసగా ఆఫర్లు వస్తాయని ఆశించింది. కానీ ఇప్పటి వరకు ఎస్ఆర్ కళ్యాణ మండపం మరియు తిమ్మరుసు సినిమాల్లో మాత్రమే కనిపించింది. ఆ రెండు సినిమాలు కూడా ఆమె కెరీర్ స్పీడ్ అందుకోవడంలో సహాయ పడలేదు. సినిమాల్లో ఛాన్స్ లు వచ్చినా లేకున్నా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటో షూట్స్ చేస్తూ బిజీగా ఉంది. తాజాగా మరోసారి తన క్లీ వేజ్ షో చేస్తూ కన్నుల విందు చేసింది. క్యూట్ లుక్ లో బ్లాక్ టాప్ లో క్లీ వేజ్ షో చేస్తూ కవ్వించే విధంగా చూస్తూ ఆహా అనిపించింది. గతంలో స్కిన్ షో చేసిన సందర్భంలో ఎలా అయితే ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అయ్యాయో ఈ ఫోటోలు కూడా తెగ వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో ఆకట్టుకున్న ఈ అమ్మడి యొక్క క్యూట్ ఫోటోలు చూసిన తర్వాత అయినా ఫిల్మ్ మేకర్స్ ఆఫర్స్ ఇవ్వాలని కొందరు కోరుకుంటున్నారు. తెలుగు అమ్మాయి అయినా కూడా ఉత్తరాది అమ్మాయి మాదిరిగా స్కిన్ టోన్ ఉండటంతో పాటు మంచి నటన ప్రతిభ కనబర్చింది. కనుక ఈ అమ్మడికి ముందు ముందు అయినా ఆఫర్లు వస్తాయేమో చూడాలి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101